


# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 24 | మార్చి | 2023 | పేజీలు :8


# అంత...సీన్ లేదు..

- నిధులు ఉన్నా పూర్తికాని సిసికెమెరాల ఏర్పాటు
- పట్టణంలో నేరస్తుల ఉనికి పూర్తిస్థాయిలో తెలియని పరిస్థితి
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పోలీసులకు తప్పని ఇబ్బందులు
- సమన్వయ లోపంతో నిఘానేత్రాల మోరాయింపు
- అవాంచనీయ సంఘటనల నియంత్రణకు అన్ని ప్రాంతాలలో నిఘా అవశ్యం





**సూర్యాపేట మార్చి 23 మనం ప్రతినిధిః**

జిల్లా కేంద్రం.... అది నల్లగొండల ఉమ్మడిజిల్లాలోనే.... అతి పెద్ద మున్సిపాలిటీ పట్టణంగా గుర్తింపు ఉంది.....ఇక్కడ శాంతిభద్రతల విషయంలో జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్న జిల్లా కేంద్రంలో ఎదోఒక ప్రాంతంలో చెదురుమదురు సంఘనటలు జరుగుతునే ఉన్నాయి.... రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజవర్గంలో ఉన్న సమయంలో ఇక్కడే క్యాంపు కార్యయలంలో ఉంటారు.... సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎల్లవెళల శాంతి భద్రతలు ఉండేందుకు ప్రభుత్వం.... మూడో కంటితో నిఘాను ఏర్పాటు చేసేందుకు సిద్దమైనప్పటికి సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పూర్తి స్థాయిలో పనులు చేయకుండా కొంత పనిని పెండింగ్‌లోనే పెట్టడంతో జిల్లా కేంద్రంలో ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితి జిల్లా పోలీస్ యంత్రాంగానికి సిబ్బందికి ఎదురవుతుంది... పట్టణంలో జరిగే చిన్నచితక సంఘటనలు అయిన కెమెరాలో బంధించేందుకు సర్కార్‌కు సిద్దమై ఎంపి నిధుల నుండి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ. 44 లక్షల వ్యయంతో సిసి కెమెరాలను అమర్చేందుకు 8లో...

# ప్రతి గడప గడపకూ కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి...

బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల ఆత్మీయ సమ్మేళనంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా ఇన్‌ఛార్జి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్

వివరాలు3లో..

# నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం





- ముస్తాబైన మసీదులు
- నెల రోజుల పాటు ఉపవాస ప్రార్థనలు

4లో

# నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

## – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, మార్చి 23 (మనం న్యూస్):**
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు అని నకిరేకల్ శాసన సభ్యులు, చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల లోని వ్యవసాయ మార్కెట్ లో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందికి రూ.17.50లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే చిరుమర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోస కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగాస్వామి, మున్సిపల్ కౌన్సిలర్స్, బీ ఆర్ ఎస్ నాయకులు,వనమా వెంకటేశ్వర్లు, లబ్ది దారులు, బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

## – నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, మార్చి 23 (మనం న్యూస్):**
నార్కట్ పల్లి మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కావడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఈ నెల 25, 31వ తేదీల్లో నార్కట్ పల్లి మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చెయ్యాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం. ఈ నెల 25వ తేదీన జువ్విగూడెం సుగుణ ఫంక్షన్ హాల్ లో పదిహేను గ్రామాలు, 31వ తేదీన నార్కట్ పల్లి శబరి గార్డెన్స్ లో పద్నాలుగు గ్రామాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు వెల్లడి. పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు.

# భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్‌దేవ్ స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేస్తాం

## – ఎస్ఎఫ్ఐ

**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 23 (మనం న్యూస్) :**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ గార్ల వర్ధంతి కార్యక్రమం జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి దేశ స్వతంత్ర పోరాటంలో తన ప్రాణాన్ని తృణపాయంగా పెట్టి బ్రిటిష్ వారు చెర నుండి భారతదేశాన్ని విముక్తి చేసి 23 సంవత్సరాలు వయసులోనే ఉరి కొయ్యలకు ఉయ్యాలలు ఊగిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ఇలాంటి అమరవీరుల త్యాగాలను మరచి గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వాళ్ళని ఢిల్లి స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి. పాలక ప్రభుత్వాలు వీరు చేసిన త్యాగాన్ని చరిత్ర పుస్తకాలలో చేర్చడానికి బిజెపి ప్రభుత్వాలు జంకుతున్నాయి.భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో నేటి విద్యార్థి యువకులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నిజమైన దేశభక్తి గల గొప్ప నాయకుడిగా భగత్ సింగ్ ఎప్పటికీ వామపక్ష విద్యార్థి ఉద్యమాలలో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు.భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏపల్లి మండల అధ్యక్షు,కార్యదర్శిలు బుషరాజు రాము,దున్న రవి మనోహర్,మహేష్,రాజు, సోమేశ్,అశ్విని, అనిత,రేణుక, మౌనిక,వెన్నెల సరస్వతి,నరేష్,శ్రీకాంత్, వంశీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యా వ్యవస్థ అభివృద్ధికీ పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి మార్చి 21(మనం న్యూస్):** విద్యా వ్యవస్థ అభివృద్ధికీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలల్లో రూ.3.54 లక్షలతో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమంలోభాగంగా మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్యార్థుల సంక్షేమాని నిరంతరంకృషి చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యనందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ అలంపల్లి నరసింహా, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసుకృష్ణయ్య, కమీషనర్ వెంకటయ్య, ఎంఈవో మాత్రు నాయక్, కౌన్సిలర్లు మల్లీశ్వరి, శ్రీశైలం, తౌఫిక్, ఖాద్రీ, ఇలియాస్, పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, జెల్లా అంజీ, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

# సీఎంసహాయానిధి చెక్కు అందజేత

## .....సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి మార్చి 21 (మనం న్యూస్):**
చింతపల్లి మండలంలోని మధనాపురం గ్రామానికి చెందిన జల్లల లింగంకు సీఎం సహాయానిధి ద్వారా మంజూరైన రూ.30500 చెక్కును మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రం యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు పట్టుదలతో ముందుకు వెళ్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారందరూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రజలకు రక్షిత నీరు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, వితంతువు, వికాలంగుల, వృద్ధులకు పింఛన్ బృతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖాధ్యక్షుడు డి.రాజు, వి.సుదర్శన్, డి.శివరాజ్, పి.రాజు, పోలే పెద్దయ్య, పి.అక్రం, పద్మకార్, జల్లల వెంకటయ్య పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

## – భువనగిరి రూరల్ సీఐ వెంకటయ్య



**బీబీనగర్, మార్చి 23 (మనం న్యూస్) :**
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని భువనగిరి రూరల్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల జామియా మసీదులో ఎస్తు సైదులు ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు పాల్గొని పలు సూచనలు చేశారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నందున ముఖ్యంగా మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో పింగలన్న సేవాదళ్ అధ్యక్షుడు మోయిన్ ముందుకు వచ్చి తన సొంత డబ్బులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోయిన్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, మత పెద్దలు ఫరీద్, ఖలీల్, మోయినుద్దీన్, అస్గర్ అలీ, మస్తాన్, కుతుబుద్దీన్, మిస్బా, అస్లాం, జానీ, షానూర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జన చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

**చండూరు, మార్చి 23 (మనం న్యూస్) :** బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలనకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త జన చైతన్య యాత్రలలో భాగంగా నల్లగొండ జిల్లాలో 26, 27,28 తేదీలలో మిర్యాలగూడ,నల్గొండ నకిరేకల్, చిట్యాల లో భారీ సభలు జరగనున్నాయని ఈ జన చైతన్యయాత్ర సభల జయప్రదానికి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం చండూర్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్లకు లక్షల కోట్ల సంపదను కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా మార్చారని అన్నారు. దేశమంటే అంబానీ ఆదాని ల సొత్తుగా మార్చేసి ప్రజలకు మాత్రం నూనెలు గ్యాస్ పెట్రోలు డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పేదరికం ఆకలి పెరిగిందని బిజెపి నాయకులు మాత్రం దేశం ముందుకు పోతుందని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తెస్తున్నారని బడ్జెట్లో సంక్షేమ రంగానికి కోతలు



పెట్టి పెట్టుబడుదారులకు రాయితీలు ఇచ్చారని అన్నారు. ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతూ దాడులు చేస్తూ నిరంతరం వేధిస్తున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల నుండి నిరసన రాకుండా మతం పేరుతో ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్న మతోన్మాద కార్పొరేటు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గోరి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ బిజెపి అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయడానికి సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా జనచైతన్య యాత్ర నిర్వహిస్తుందని అన్నారు. ఈ యాత్రల జయప్రదానికై జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన కరపత్రం పోస్టర్, జీపు జాత ద్వారా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, నాయకులు పోలే సాంబయ్య, పిట్టల వెంకన్న, సాయం కృష్ణయ్య, ఎన్ నరసింహ, బి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి

**– బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల ఆత్మీయ సమ్మేళనంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,జిల్లా ఇన్చార్జ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్.**

**కోదాడ, మార్చి 23 (మనం న్యూస్) :** తెలంగాణలో ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు.గురువారం కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 6000 మంది బిఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశాన్ని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చదివి వినిపించారు.అనంతరం మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం కోసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ పథకాలను ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.ప్రతి పక్షాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సమన్వయం కోసమే ఈ ఆత్మీయ సమ్మేళనం అని ఆయన అన్నారు.కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని,ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సిఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని,ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలని,ప్రతి పక్షాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,మన బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని అయన పిలుపునిచ్చారు .కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ కార్యాలయంలో నాయకులు అండగా ఉంటాం అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రజల పార్టీ,సంక్షేమ పార్టీ అని ఆయన అన్నారు.పార్టీ కన్న తల్లి లాంటిదని,కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుంది అని ఆయన అన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని,తగిన గుర్తింపు ఇస్తామని భరోసా ఇస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వైపు తీసుకెళ్లడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి అని ఆయన తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్,దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం జరిగింది అని ఆయన అన్నారు.ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లవాత్మక పంథాను అనుసరించారో అలాగే ఈనాడు దేశహితం కోసం నూతన రాజకీయ ఒరవడిని కేసీఆర్ ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ,ప్రగతి విధానాలు బీఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి అమలు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బీజేపీ,కాంగ్రెస్కు పూర్తిస్థాయిలో మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు చెప్తున్నాయని దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ పార్టీలతో బీఆర్ఎస్ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఇప్పటికే చర్చలు జరిపారని అనేక మంది హేమాహేమీ నేతలు సీఎం కేసీఆర్ ఆలోచనలతో ఏకీభవించారని,కలిసివచ్చేందుకు ఆసక్తిచూపుతున్నారని దేశంలో రాబోయే రోజుల్లో గుణాత్మక మార్పుకు బీఆర్ఎస్ నాంది పలుకుతుంది అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి పథకం ద్వారా ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి,జెడ్పిటిసి కృష్ణకుమారి శేషు,మండల పార్టీ అధ్యక్షులు కాసా వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,వైస్ ఎంపీపీ రాణి బ్రాహ్మయ్య,బిఆర్ఎస్ నాయకులు అల్తాఫ్ హుస్సేన్,అనంత సైదయ్య,మండలంలోని అన్ని సొసైటీల చైర్మన్లు,పాలకవర్గ సభ్యులు,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,మండల పార్టీ నాయకులు,అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, బిఆర్ఎస్ శ్రేణులు,మాజీ ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.



# మిల్లెట్స్‌తో వంటలు

**త్రిపురారం, మార్చి 23 (మనం న్యూస్) :** ఈ రోజు త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం లో భాగంగా మిల్లెట్స్ తో వంట లు కార్యక్రమం చేయడం జరిగింది. జీవన శైలి లో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు చిరుధాన్యాల వల్ల చాలా పోషకాలు లభిస్తాయి అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి దాసరి అడివయ్యా, లింగయ్య, వెంకన్న వివిధ గ్రామస్థులు అంగన్వాడీ టీచర్స్ కరుణ పాల్గొన్నారు.



# వికలాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**భువనగిరి, మార్చి 23 (మనం న్యూస్):** ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజల సేవయే లక్ష్యముగా నిరంతరం ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ తన సొంత ఆర్థిక సహకారంతో సుమారు 5వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఆర్ఎస్ నాయకులు చెన్న మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, చెన్న గౌరీ శంకర్, పోకల నరసయ్య, నరేష్, బంటి, రమేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

**చిట్యాల, మార్చి 23 (మనం న్యూస్):** నార్కట్ పల్లి మండలం గోపాలయపల్లి గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం మరణించిన గాలి [illegible] మృతదేహానికి పులా మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నార్కట్ పల్లి మండలం ఏనుగుల దొరి గ్రామంలో సముద్రాల లింగయ్య ఆనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20 వేల రూపాయిల ఆర్థిక సహాయం చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



# తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్టు అప్రజాస్వామికం...
# మల్లన్నను వెంటనే విడుదల చేయాలి...

**–పల్లగొర్ల మోదీరాందేవ్**

**భువనగిరి, మార్చి 23 (మనం న్యూస్):** ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్టును బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తుందని, బేషరతుగా వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై క్యూ న్యూస్ ద్వారా వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తూ, ఎప్పటికప్పుడు ప్రజలను సంఘటితం చేస్తూ, కెసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను లేవనెత్తితే పోలీసులతో అక్రమ అరెస్టు చేస్తారా, ఇది ప్రజాస్వామ్యమా లేకపోతే నియంత పాలననా అని ప్రశ్నించారు. ఆఫ్ఘనిస్తాన్ కన్నా అధ్వానంగా తెలంగాణలో ప్రశ్నించడం మారిందని, తెలంగాణ తెచ్చుకుంది నీళ్ల నిధులు నియామకాలు ఇవాళ వాటి మీద ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి జైల్లో పెడతారా, బిడ్డ సారా దందా కొడుకు పరీక్ష పేపర్ల లీకేజీల దందా చేస్తే వారిని శిక్షించకుండా వాటి మీద ప్రశ్నిస్తే జైల్లో పెడతారా, పార్టీలో అవినీతిని సహించనన్న సీఎం కేసీఆర్ రాజయ్య , ఈటెల రాజేందర్ మీద అభియోగాలు వస్తే వారిని వెంటనే భర్త రఫ్ చేసి తన కొడుకు, బిడ్డ విషయంలో ఎందుకు దాపరికం చేస్తున్నావని, ఇప్పటికైనా విలేకరుల మీద ప్రశ్నించే గొంతుకుల మీద దాడులు మానుకోవాలని, ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపిస్తే అణిచివేయాలని చూస్తే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో మిల్టన్ ఉద్యమాలు పుడతాయని అన్నారు.



# నేటి నుండి రంజాన్ నెల ప్రారంభం

**– ముస్తాబైన మసీదులు – ఒక నెలపాటు ఉపవాసాలు**

**నల్లగొండ, మార్చి 23 (మనం ప్రతినిధి) :** ముస్లింలకు పవిత్రమైన రంజాన్ నెల నేటి నుండి అనగా 24వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఒక నెలపాటు ఉపవాసాలు కొనసాగనున్నాయి. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఉపవాసాలు కొనసాగనున్నాయి. పవిత్రమైన రంజాన్ మాసంలో 14 సంవత్సరాలు నిండిన ముసలి వారి వరకు ఉపవాసాలు ఉంటారు. ప్రతిరోజు ఉపవాసాలు ఉంటూ లోక సంక్షేమం కోసం వారు ప్రార్ధనలు చేస్తారు. ప్రతిరోజు మసీదులలో ఐదు పూటలు నమాజు చేయడంతో పాటు ఖురాన్ పఠనం చేస్తారు. దీనితో పాటు ప్రతిరోజు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ప్రత్యేకమైన తరావి నమాజు చేస్తారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా అలంకరించారు. మసీదులలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. మసీదుల ప్రాంగణాలలో షామియా నాలు, షెడ్లు వేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ నకిరేకల్ నార్కెట్పల్లి చిట్యాల దేవరకొండ సూర్యాపేట కోదాడ భువనగిరి ఆలేరు పట్టణాలలోని మసీదులతో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న మసీదులను గ్రామాల్లో ఉన్న మసీదులను అందంగా అలంకరించారు. రంజాన్ కోసం వెలసిన హరీస్ సెంటర్లు -- హరీస్ కోసం చికెన్ హరీస్ సెంటర్లు వేలాసాయి. చికెన్, మైదా పిండి, మసాలా పదార్ధాలు కలిపి తయారు చేస్తారు. ఇందులో పౌష్టిక పదార్దాలు కలిపి చేస్తారు. రంజాన్ ఉపవాసాలు ఇది చాలా బలాన్ని ఇస్తుంది. రీసెంట్లను గత మూడు నాలుగు రోజుల నుండి ఉమ్మడి జిల్లాలోని కోదాడ సూర్యాపేట తిరుమలగిరి నల్గొండ మిర్యాలగూడ నార్కెట్పల్లి చిట్యాల హాలియా చండూరు దేవరకొండ పట్టణాలలో ఏర్పాటు చేశారు.

## నార్కట్‌పల్లి మండల కేంద్రంలో పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

**చిట్యాల, మార్చి 23 (మనం న్యూస్):**



నార్కట్ పల్లి మండల కేంద్రంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకుని నార్కట్ పల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీలకు పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, హాజరై అందజేశారు. పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలి

**హాలియా, మార్చి 23 (మనం న్యూస్) :**



ఈరోజు తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత చైతన్య గ్రామీణ సభలను అనుముల మండలంలోని చలమారెడ్డి గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో దళిత చైతన్య గ్రామసభను ఉద్దేశించి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి మాట్లాడుతూ దళితులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు అట్లాగే సమ సమాజము సమానత్వము కొరకు పాటుపడి కుల నిర్మూలన అంటరానితనము వాటిని నిర్మూలించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఎంతో కృషి చేశారని వారు గుర్తు చేశారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దళితులేఖ కాకుండా యావత్ భారతదేశానికి మార్గదర్శిగా నిలబడి దేశానికి ఎంతో సేవ చేసి దేశ రాజ్యాంగా నిర్మాణ సమయంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేటట్లు రాజ్యాంగాన్ని నిర్మించారని తెలియజేశారు అందుకే దళితులమైన మనము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని మరిచిపోకుండా ఆయన సూచించిన మార్గంలో విజ్ఞానంతో ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్క దళితుడు మంచి విద్యను అభ్యసించి ఆయన కలలు కన్నా సమసమాజ నిర్మాణంలో భాగాౌ కావాలని ఆయన కోరారు ప్రభుత్వాలు కూడా దళితులకు రాజ్యాంగపరంగా అందవలసిన పొలాలను వారి నిధులను వారి అభివృద్ధికి తూచ తప్పకుండా ఖర్చుపెట్టి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొరిపాక మారయ్య దుబ్బ కోటేష్ దుబ్బ రాములు సత్తయ్య ఏర్పుల కోటయ్య దుబ్బకోటయ్య గురజాల పెద వెంకటయ్య గురజాల చిన్న వెంకటయ్య గురజాల శ్రీను దుబ్బ ప్రజా నరసింహ దుబ్బ అంకాలమ్మ గురజాల వెంకటమ్మ గురజాల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్‌దేవ్ స్పూర్తితో పోరాటాలను ఉధృతం చేస్తాం : ఎస్ఎఫ్ఐ

**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 23 (మనం న్యూస్) :**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ గార్ల వర్ధంతి కార్యక్రమం జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి దేశ స్వతంత్ర పోరాటంలో తన ప్రాణాన్ని తృణపాయంగా పెట్టి బ్రిటిష్ వారు చెర నుండి భారతదేశాన్ని విముక్తి చేసి 23 సంవత్సరాలు వయసులోనే ఉరి కొయ్యలకు ఉయ్యాలలు ఊగిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ఇలాంటి అమరవీరుల త్యాగాలను మరచి గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వాళ్ళని ఢిల్లి స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి. పాలక ప్రభుత్వాలు వీరు చేసిన త్యాగాన్ని చరిత్ర పుస్తకాలలో చేర్చడానికి బిజెపి ప్రభుత్వాలు జంకుతున్నాయి.భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో నేటి విద్యార్థి యువకులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నిజమైన దేశభక్తి గల గొప్ప నాయకుడిగా భగత్ సింగ్ ఎప్పటికీ వామపక్ష విద్యార్థి ఉద్యమాలలో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు.భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏపల్లి మండల అధ్యక్షు,కార్యదర్శిలు బుషరాజు రాము,దున్న రవి మనోహర్,మహేష్,రాజు, సోమేశ్,అశ్విని, అనిత,రేణుక, మౌనిక,వెన్నెల సరస్వతి,నరేష్,శ్రీకాంత్, వంశీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం...

**– చెరుపల్లి సీతారాములు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పిలుపు..**

**వలిగొండ, మార్చి 23 (మనం న్యూస్) :**




భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దమని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు ఈరోజు మండల కేంద్రంలోని నూతన సిపిఎం కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ 24 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం సోషలిస్టు భావాలతో పనిచేసి బ్రిటిషర్లను గడగడలాడించి నవ్వుతూ ఉరికం ఎక్కాడని ఆయన స్ఫూర్తితో నేడు దేశంలో పెరుగుతున్న మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో మత ఉన్మాద చర్యలు పెంచి పోషించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేసిందని కార్పొరేట్లకు లాభం చేసే విధానాలకు పాల్పడుతుందని అన్నారు భగత్ సింగ్ దేశంలో ఉన్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా అందరికీ స్వేచ్ఛ సమానత్వం విద్య వైద్యం కోసం పోరాడడని అన్నారు నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్త జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మూడు యాత్రలు ప్రారంభమయ్యాయని ఈనెల 28న భువనగిరి జిల్లా కేంద్రంలో పెద్ద బహిరంగ సభ జరుగుతుందని 29న ముగింపు సభ హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుందని ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ జాతీయ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు ఈ సభలను పార్టీ నాయకత్వం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పార్టీ జెండాని సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి ఆవిష్కరణ చేయగా అనంతరం జరిగిన సభకు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర శ్రీశైలం రెడ్డి తుర్కపల్లి సురేందర్ కల్లూరి రామచందర్ మెరుగు వెంకటేశం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఇర్లపల్లి ముత్యాలు క్షవురా వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేషం, కొండే కిష్టయ్య,గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి ,కర్ణకంటి యాదయ్య,కల్లూరి ముత్యాలు,కందడి సత్తిరెడ్డి,దుబ్బ లింగం,ఏలే కృష్ణ,కవిడే సురేష్,బుగ్గ చంద్రమౌళి, నాయకులు దొడ్డి భిక్షపతి,వేముల నాగరాజు,రుద్రపల్లి రామలింగం,వివిధ శాఖల కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల పై అవగాహన

**త్రిపురారం, మార్చి 23 (మనం న్యూస్)**



: ఈ రోజు త్రిపురారం మండలం పరిధిలో గల అంగన్వాడీ కేంద్రలలో పోషణ పక్షం లో భాగంగా చిరుధాన్యాల పై అవగాహనా కలిపించటం జరిగింది మరియు పెరటి తోటల పెంపకం పై అవగాహనా కల్పించటం జరిగింది సేంద్రియ ఎరువులు ఉపయోగించి మన ఇంటి ఆవరణలో కూరగాయలు ఆకు కూరలు మరియు పండ్ల మొక్కలు పెంచుకోవాలి అని వివరించారు రసాయనిక మందులు వాడినా పంటలతో కూడిన ఆహార పదార్ధాలు తినడం వలన అనేక అనారోగ్యాలకు గురిస్వుతున్నం కనుక ప్రతి రైతు సేంద్రియ ఎరువులను వాడి పంటలు పందించలని వివరించారు ఈ కార్యక్రమం లో అంజనపల్లి సర్పంచ్ గారు అవిరెండ్ల వీరయ్య, అంగన్వాడీ సూపర్ వైజర్స్ ఫరిదా బేగం, హర్జతండాలో సూపర్.వైజర్ నాగమణి, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, మమత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధిక పోషణాలు చిరు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి

**బీబీనగర్, మార్చి 23 (మనం న్యూస్) :**



చిన్నారులు, గర్భిణులు పౌష్టికాహారం అధికంగా ఉండే చిరు ధాన్యాల పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల అనారోగ్య భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి అన్నారు. గురువారం కొండమడుగులోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషన పఖ్వాడా పోషణ పక్షం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కడెం లతారాజేష్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణిగోపాల్ గౌడ్, వార్డు సభ్యుడు వాకిటి సత్యనారాయణరెడ్డి, అంగన్వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా, ఆయాలు పద్మ, అమల తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

## – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హైద రాబాద్‌లోని ఎమ్మెల్యే సైదిరెడ్డి నివాసంలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లికి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు చిలకరాజు కృష్ణ, వరికుప్పల రవి, జక్కి నర్సయ్యలు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతూ అన్ని రంగాల్లో



అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శోభన్, జానయ్య, మత్స్య సంఘం అధ్యక్షులు చాట్ల ముత్తయ్య, జానీపాషె పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఇటికాల చిరంజీవి

**మోత్కూరు, మార్చి 23 (మనం న్యూస్) :**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ లో ఇటీవల మృతి చెందిన జిట్ట బాలకృష్ణ కుటుంబానికి బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల చిరంజీవి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నరు. అనంతరం ఆ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మోత్కూరు మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్, గడ్డం లక్ష్మయ్య, ఎండి. సమీర్, కుందుకురి మురళి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అవిశెట్టి కిరణ్, జంగా సైదులు, జంగా సోమరాజు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి



**గుండాల, మార్చి 23 (మనం న్యూస్) :** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలు అభివృద్ధి పరుచుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు గురువారం రోజున మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ పురస్కారాలలో భాగంగా మండల స్థాయి పురస్కారాలను వివిధ రంగాలలో అభివృద్ధి పరుచుకున్న గ్రామపంచాయతీలకు షీల్ బహుకరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ జనార్ధన్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల, మార్చి 23 (మనం న్యూస్) :**
గుండాల, మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన చాగంటి మల్లయ్య అనారోగ్యంతో మరణించగా మృతుని కుటుంబానికి గురువారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు వాడపల్లి వెంకటేష్ పశుగణాభివృద్ధి డైరెక్టర్ ఇమ్మడి దశరథ మార్కెట్ డైరెక్టర్ వంగూరు మల్లయ్య లు ఐదువేల రూపాయలను ఆర్థిక సాయం గా అందజేశారు ఈ కార్యక్రమంలో వంగూరి అనిల్ సోమయ్య లింగయ్య ఎల్లయ్య ఉప్పలయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు .



# ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**బీబీనగర్, మార్చి 23 (మనం న్యూస్) :**



ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని యుయస్పీసీ మండల కమిటీ సభ్యుడు ఎలుగు లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయకుంటే మార్చి 24న జిల్లా ట్రెజరీ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు, మార్చి 28న హైదరాబాదులో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నిర్ణయించిందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పెరటి తోటల పెంపకం అలవర్చుకోవాలి

**గుండాల, మార్చి 23 (మనం న్యూస్) :**
ప్రతి ఇంటి ఆవరణలో గల పెరటి ప్రాంతంలో కూరగాయలు పండ్ల తోటలను నాటుట అలవర్చుకోవాలని సర్పంచ్ పందుల రేఖ తెలిపారు గురువారం రోజున మండలంలోని పాచిర్ల గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెరటి తోటల పెంపకం పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పెరటి ఆవరణలో పెంచిన కూరగాయలు పండ్ల ద్వారా పోషక విలువలు మెండుగా ఉంటాయని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక అంగన్వాడీ టీచర్ పందుల రాణమ్మ ఇందిరా సోమయ్య రాజ ఎల్లమ్మ



తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**గుండాల, మార్చి 23 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గురువారం రోజున సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చందం వరలక్ష్మి ప్రకాష్ ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి కత్తుల శ్రీనివాస్ ప్రారంభించారు



# కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలి

**– వైద్యాధికారి బంకా వీరేంద్రనాథ్. – కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల భాగ్యమ్మ**

**కోదాడ, మార్చి 23 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు శిబిరంవైద్యాధికారి బంకా వీరేంద్రనాథ్ బిఆర్ఎస్ మహిళ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల భాగ్యమ్మతెలిపారు గురువారం26 వార్డులో స్థానిక కే యస్ అపార్ట్మెంట్లో కంటి వెలుగు కార్యక్రమాన్నినిర్వహించారు. వారు మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తినకపోవడం వల్ల ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా, కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలి అన్నారు. కండ్ల పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే శుక్లాలు ఏర్పడి, ఆపరేషన్లకు దారితీస్తాయని, వాటిని తోలతలోనే ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాలలో పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా అందించే మందులు వాడుకుంటూ కండ్లను కాపాడుకోవాలి అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆప్తోమెట్రిస్టు లింగయ్య ఏఎన్ఎంలు వీరలక్ష్మి జయ ఆశాలు రమణమ్మ ముత్యాలరాణి పద్మ సుశీల శైలజ అపార్ట్మెంట్ అధ్యక్షులు కోదాడ మాజీ వైస్ఎంపీపీ ఓరుగంటి పాండు కాళంగి వెంకటేశ్వర్లు ఫ్రంట్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు యస్ వి రమణ రావు కూరుపాటి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు



# డీసిఎల్ మెరిట్ స్కాలర్ షిప్కు మథర్ తెరిస్సా పాఠశాల విద్యార్థుల ఎంపిక

**భువనగిరి, మార్చి 23 (మనం న్యూస్):** డీసిఎల్ మెరిట్ జాతీయ స్కాలర్ షిప్కు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మథర్ తెరిస్సా హైస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. 2023 ఫిబ్రవరిలో డీసిఎల్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మెరిట్ స్కాలర్ షిప్కు ఏడో తరగతి, ఎనిమిదో తరగతి, తొమిదో తరగతి, పదో తరగతి, ఎల్ కే జీ, ఒక్కటో తరగతి, చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మథర్ తెరిస్సా హైస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించడంపై పాఠశాలల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వీరికి సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాల్గు సంవత్సరాల పాటు స్కాలర్ షిప్ అందనున్నట్లు వారు తెలిపారు.



# గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేసిఆర్ కృషి

**తిరుమలగిరి మార్చి 23 మనం న్యూస్:** దేశంలో ఎక్కడలేని విధంగా గ్రామ పంచాయితీల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ రాష్ట్ర స్థాయి పురస్కారం 2021-22 అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి వాటి అభివృద్ధి కొరకు ప్రతి పంచాయితీకి రూ. 15 లక్షలు, తండాకు రూ. 10 లక్షలు ఇచ్చిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. పల్లెల్లో ప్రకృతివనం, వైకుంఠ దామం, క్రీడాప్రాంగణం, ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి వైపుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకానికి రూ. 12 వందల కోట్లు నిలుపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అలాగే అర్వపల్లి యోగానంద లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయానికి రూ. 5 కోట్లు మంజూరు అయ్యాయని, తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామల అభివృద్ధికి సర్పంచ్, ఎంపిటిసిలు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. అనంతరం 9 అంశాలలో గ్రామాలను ఉత్తమంగా తీర్చిదిద్దిన గ్రామ పంచాయితీలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక, అధనపు కలెక్టర్ మోహన్‌రావు, డిపిఓ యాదయ్య, నాయకులు రజాక్, ఎంపిపి స్నేహలత, జడ్పీటిసి అంజలి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎపిఓ మారయ్య, వివిధ మండలాల ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిడిఓలు, తదితరులు హాజరయ్యారు.



**వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశ ం నిర్వహించిన ఎమ్మెల్యే**

నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల, తుంగతూర్తి, నాగారం, తిరుమలగిరి మండలాల వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన ఆకాల వర్షాల కారణంగా అధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాలలో ప్రాథమిక అంచనాల ప్రకారం 14429 ఎకారల పంట పోలాలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు సిఎం కేసిఆర్ ఎకరానికి రూ. 10వేల చొప్పున నష్ట పరిహారం అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. దీంతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకుంటామని తెలిపారు. వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఆదైర్య పడవద్దని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జగ్గునాయక్, అధికారులు స్రవంతి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గణేష్, వికాస్‌పాటిల్, మురళిబాబు, పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**నడిగుడెం మార్చి 23 మనం న్యూస్:** పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా గురువారం నడిగుడెం మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంతకు ముందు పోలీస్ సిబ్బంది కవాతును, యునిఫామ్, కిట్లు సామాగ్రిని తనిఖీ చేసి అనంతరం స్టేషన్‌లో రికార్డులు, కేసుల స్థితిగతులు, స్టేషన్ భౌగోళిక స్థితి గతులు మొదలగు అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై ఏడుకొండలు, ప్రసాద్, అప్పరావు, బాస్కర్, వీరబాబు, సక్కీ తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా గురువారం ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ స్టేషన్ ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్‌లో కేసుల నమోదు, రికార్డుల పరిశీలన, తదితర సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభం



**తిరుమలగిరి మార్చి 23 మనం న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఈదుల పర్రె తండాలో 2వ విడుత కంటివెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ మొగుళ్ల జితేందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందత్వం ఉన్న వారికి ఇక్కడ పరీక్షలు నిర్వహించి తగిన కళ్ల పరీక్షలు, కళ్ల అద్దాలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, ప్రవళిక, సంధ్యరాణి, నర్సింహారెడ్డి, పుర్ర శేఖర్, సోమయ్య, విజయ్, ధనమ్మ, యాకుబ్, శంకర్, హరి సింగ్, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను కాపాడాలి

**హుజూర్ నగర్ మార్చి 23 మనం న్యూస్:** పత్రిక స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని టియుడబ్ల్యూజే, ఐజెయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యలయం ఎదుట సేవ్ జర్నలిస్టు డే కార్యక్రమంలో భాగంగా యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ... దేశంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. బావ స్వేచ్ఛ ప్రకటనను పత్రికలను అడ్డుకోవడం సరిఅయిన నిర్ణయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం చే ఉరి తీయబడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్‌గుర్, భగత్‌సింగ్, సుక్‌దేవ్‌పోరాటల స్ఫూర్తితో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టులపై దాడులు చేసి హత్యలు చేస్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయని, జర్నలిజం ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో నాలుగోవ స్తంభంగా పిలువబడే మీడియాను నియంత్రించేందుకు కొత్త చట్టాలను రూపోందించడం సరియైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ ప్రతినిధి వర్గం బాసవోజ్ శ్రీనివాస్ చారి, శేషం రాజు, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రమేష్‌బాబు, రామకృష్ణ పాల్గొన్నారు.



# అరూర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

**వలిగొండ, మార్చి 23 (మనం న్యూస్) :** అరూరు గ్రామం నుండి వేములకొండ వరకు నిర్మించిన రోడ్డు నిర్వహణలో వైఫల్యాల వల్ల రోజు రోజుకి రోడ్డుపై ప్రయాణించే ప్రజలు ప్రయాణికులు ప్రమాద బారిన పడుతున్నారు మూల మలుపుల వద్ద తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు కావున ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు సమస్యను గుర్తించి స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని అరూర్ గ్రామ ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర నరసింహ కసిరి బోయిన లింగయ్య పోలేపాక చిమ్మయ్య వేముల ఎట్టయ్య బిజెపి నాయకులు ఎలిమినేటి వెంకటేష్ ఆవుల బిక్షపతి రాందాస్ యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ సుర్కంటి నాగిరెడ్డి, ఎలిమినేటి సంతోష్, మర్రి నాగరాజు, ఆవుల అంజయ్య,మైపాల్ రెడ్డి, సుక్క రామచంద్రు కోయగూర మధు ,కసిర బోయిన మహేష్, జినుకల మల్లేష్, చిలకమర్రి కనకాచారి బైకాని మల్లేష్ నరాల మహేష్ జినుకల మచ్చగిరి మాటూరి సాయి బండారు భూపాల్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో రూ. 2 లక్షలు



**పెన్‌పహాడ్ మార్చి 23 మనం న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతు ఖాతాలో రూ. 2 లక్షలను రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాచారం, పెన్‌పహాడ్, అనంతారం గ్రామాలలో హాత్‌సేజోడో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంపిటేషన్ పరీక్షల్లో లీకేజీ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాగేశ్వర్రావు, ప్రవీణ్, రమణారెడ్డి, స్వామినాయుడు, దేవేందర్, నాగరాజు, సంజీవరెడ్డి, ఉపేందర్, లింగయ్య, పరుషురాం, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ విలువలతో కూడిన ఆహారం

– జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్‌:** అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందించాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గురువారం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహర పంపిణీ అవగాహణ సదస్సుకు జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావులు ముఖ్యఅతిథులుగా హజరైనారు. పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రామదేవి, ఆశ వర్కర్ అనీత, ఆయా సరోజన, వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసపురం గ్రామంలో.... మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం పోషన్ పహ్వాడ్ ర్యాలీ, చిరుధాన్యాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తిపాటి రమ్యనాగరాజు, ఉపసర్పంచ్ గుర్వయ్య, కార్యదర్శి శేఖర్,



పాఠశాల హెచ్‌ఎం. చిక్కుళ్ళ గోవిందు, ఏఎన్‌ఎం మంగ, అంగన్‌వాడి టీచర్లు మంజుల, పార్వతి, సంధ్యా, కమలమ్మ, సునీతలు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో.... పట్టణంలోని మల్లన్ననగర్ 4,5వ అంగన్‌వాడి కేంద్రంలో పోషక్ పహ్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కారింగుల విజయవెంకటేశ్వర్లు, తండు సైదారత్నం, అంనగ్‌వాడి టీచర్లు శాంతరాజ్యం,ఆకుల రజిని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు



**హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్‌:** ఖమ్మం–వరంగల్–మహబూబాబాద్– కరీంనగర్ జిల్లాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా ఎక్కడిక్కడ అరెస్టు చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రశ్నించే వారినే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ బాధ్యులను, ఆ శాఖ మంత్రులను అధికారులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్, నాయకులు వంటిపులి బాలకృష్ణ, రాము, కస్తాల వీరబాబు, రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 25న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

**హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఈనెల 25న జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రమాణస్వీకారం రోజున పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నుండి ఇందిరా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అక్కడి నుండి ముఖ్యఅతిథులుగా హజరయ్యే మంత్రులు రింజన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, హరిష్‌రావు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలకు ఘన స్వాగతం పలుకుతూ వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు



డా. కేఎల్‌ఎన్‌రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి, బీఆర్‌ఎస్ మహిళ అద్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, సోమగాని ప్రదీప్, రాజు, నవీన్‌రెడ్డి, రామకృష్ణ, వినయ్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషన్ పక్వాడ కార్యక్రమం



**నాగార్జునసాగర్, మార్చి 23 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో 4 వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ చిలకుర్తి సెక్టార్ ఆధ్వర్యంలో గురువారం నాడు పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌస్య బేగం మాట్లాడుతూ చిరుధాన్యాల ద్వారా పోషక విలువలు అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు ,కూరగాయలు, పాలు, పండ్లు, బాలామృతం ప్రదర్శించామన్నారు. గర్భిణీలు, బాలింతలు చేతులు శుభ్రంగా కడుక్కునే విధానం, ప్రతిజ్ఞ ,అక్షరాభ్యాసం మొదలగు వానిపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శారదా దేవి, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 92వ వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 23 (మనం న్యూస్):** మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బచ్చనకోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ లు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లో ముగ్గురు నిర్వహించిన పాత్ర నాటినుండి నేటి వరకు వెలకట్టలేని పాత్ర అని అన్నారు. భగత్ సింగ్ 24 ఏళ్ల వయసులోనే ఆయనను ఆయన అనుచరులను ఉరికంభం ఎక్కి ఈక్విలాల్ జిందాబాద్ అంటూ ప్రాణాలు వదిలారని, నేడు ఆదర్శంగా తీసుకొని యువత భగత్ సింగ్ ఆశయాల వైపు అడుగేస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే భగత్ సింగ్ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. వారి



ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, ఎర్రోళ్ల లింగయ్య, సింగల్ విండో డైరెక్టర్ అంజయ్య, భీమనపల్లి గాలయ్య, చిలువేరు అంజయ్య, మోగుదాల సత్తయ్య, బొమ్మగాని చంద్రయ్య, కర్నాటి మారయ్య, పల్లె రాములు, జే గంగరాజు, వీరమల్ల యాదయ్య, గంగాపురం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**సూర్యాపేట టౌన్ మార్చి 23 మనం న్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీకేంద్రాలలో నిర్వహిస్తున్న పోషన్ అభియాన్ కార్యక్రమంలో గర్భిణి మహిళలు బాలింతలు, చిన్న పిల్లలకు పోష్టికాహార లోపం లేకుండా ఉండటానికి బలమైన ఆహారం అందిస్తున్నట్లు 45వ ఘార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. గురువారం ఆ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గోని మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో పప్పు, చిరుదాన్యాలు, గుడ్లు పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణిలు, బాలింతలకు అందజేస్తుందని, ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం టీచర్లు, ఆయాలు, పాల్గోన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**పాలకీడు,మార్చి23,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్‌ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ మండల ముఖ్యనాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈనెల 27 నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి బీజేపీ ప్రమాదం

**– సమాజానికి కమ్యూనిస్టులు అవసరం : మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**– మోడీకి క్షణం పరిపాలించే అర్హత లేదు : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**

**– ఖమ్మంలో జనచైతన్య యాత్ర సభ సక్సెస్**



**ఖమ్మంగాంధీచౌక్, మార్చి 23(మనం న్యూస్) :** దేశానికి బీజేపీ రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందనీ, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. పంటలు దెబ్బతిన్న క్రమంలో నష్టాన్ని అంచనా వేయడానికి ఖమ్మం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం... సాగుదారులలో ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారనీ, వారికి పంట నష్ట పరిహారం అందేలా చూడాలని సూచన చేశారన్నారు. వెంటనే కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కార్పొరేట్ల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై దాడి తీవ్రతరం చేస్తున్న తరుణంలో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని నొక్కి చెప్పారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర గురువారం ఖమ్మం నగరానికి చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. నిరంతరం ప్రజల్ని చైతన్యపరుస్తూ కష్టజీవుల పక్షాన కమ్యూనిస్టులు నిలుస్తున్నారన్నారు. కార్మికుల, కర్షకుల కష్టాలు దగ్గరగా చూస్తూ వారికి న్యాయం చేయాలని కొట్లాడుతున్న తీరు ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. వారు న్యాయం ఉంటారనేది సహజ సూత్రమన్నారు. ఖమ్మం జిల్లాకు పూర్వ వైభవం రావాలనీ, వామపక్ష పార్టీల నేతలు చట్టసభలకు మళ్లీ రావాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో వామపక్షాలకు సీఎం కేసీఆర్ ఏ సీట్లు ఇచ్చినా తాము దగ్గరుండి గెలిపించుకుంటామన్నారు. ఖమ్మం జిల్లాను వామపక్షాలు–బీఆర్ఎస్ కంచుకోటగా మార్చాలన్నారు. తానూ కష్టజీవులకు అండగా ఉండే కుటుంబం నుంచే వచ్చాననీ, పేదలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. సిపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. మోడీ సర్కారు రాజ్యాంగంపై దాడిని తీవ్రతరం చేసిందనీ, లౌకిక ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్నదని చెప్పారు. మునుగోడులో బీజేపీ ఓటమి కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందనీ, భవిష్యత్తులోనూ ఆ పార్టీని అడ్డుకుంటామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ..మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని దేశం నుంచి పారదోలటమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య యాత్ర బృంద నాయకుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, కోట రమేశ్, యర్రా శ్రీకాంత్, సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గన్నారు.

# అంత సీన్ లేదు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం సిద్ధమైంది... కాని ఆచరణలో మాత్రం ఒక్క అడుగుముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న చందంగా పరిస్థితి దాపరించింది. జిల్లా కేంద్రంలో ప్రజల భద్రత దృష్ట్యా ఎంపి నిధుల నుండి రూ. 44 లక్షలు గత 2022 సంవత్సరంలో సిసి కెమెరాల ఏర్పాటుకు విడుదలైన విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా ప్రతి ప్రధాన కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాలు... జనారణ్యం అధికంగా తిరుగుతున్న ప్రాంతాలతో పాటు జాతీయ రహదారిపై సిసి కెమెరాలు అమర్చేందుకు 300 నిఘానేత్రాలు ఏర్పాటుకు మున్సిపల్ శాఖ సిద్ధమైంది. కానీ సంవత్సరకాలం దాటిన నేటికి 219 కెమెరాలు మాత్రమే అమర్చారు. ఇందులో కొన్ని నిఘానేత్రాలు పలు ప్రాంతాలలో పని చేయకపోవడం గమనార్హం... మిగిలిన 81 కెమెరాలను అమర్చాల్సి ఉంది. కానీ సిసి కెమెరాల అమర్చే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేకపోయారనేది బహిరంగా రహస్యం.. అమర్చిన కెమెరాలలో జాతీయ రహదారి, ఇంజనీరింగ్ కాలేజీ, రాఘవప్లాజా, 60 ఫీట్ల రోడ్డు ఎంట్రెన్స్, పిఎస్సార్ సెంటర్, పూలసెంటర్, పాత బస్టాండ్, చర్చి కంపౌండ్, ఎస్వీ కళశాల, హైటెక్ బస్టాండ్, జమ్మిగడ్డ, గిరినగర్ ఏరియాల్లో ఏర్పాటు చేసిన అవి పనిచేయకపోవడం గమనార్హం... అయితే పిస్సార్ సెంటర్లో సిసికెమెరాల బాక్సను అమర్చి కనెక్షన్ ఇవ్వకలేదు. ఇంత జరుగుతున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైన సంబంధిత పోలీస్, మున్సిల్ శాఖలు సమన్వయంతో కలిసి పెండింగ్లో ఉన్న నిఘానేత్రాలను అమర్చడంతో పాటు మొరాయిస్తున్న కెమెరాలను తీసివేసి కొత్తవాటిని అమర్చడం, మరమత్తులు చేయించాలని పట్టణ ప్రజలు కొరుతున్నారు...

**పోలీసుల కలవరం**

జిల్లా కేంద్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిత్యం సంఘనటలు చోటు చేసుకుంటు పోలీసులను కలవరానికి గురి చేస్తున్నాయి.. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలైన జనగాం క్రాస్రోడ్డులో కొన్ని రోజుల క్రితం ఒక యువకుని కిడ్నాప్, హత్య జరిగిన విషయం తెలిసిందే... ఆ ప్రాంతంలో సిసి కెమెరా ఉన్న దానికి ప్లెక్సీ అడ్డం రావడంతో పోలీసులు కేసు చేధనలో త్వరితగతిన పురోగతి సాధించలేకపోవడం, అలాగే మినిట్యాంక్ బండ్ తరుచు బలవంతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇలాంటి ప్రాంతాలలో తప్ప మిగిలిన ప్రదేశాలలో సిసి కెమెరాలు అమర్చిన అవి మొరాయించడంతో జరిగిన సీన్ అంతా పోలీసులకు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. ఏది ఏమైనప్పటికి పట్టణంలో అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు పని చేసేలా, అదేవిధంగా అవిలేని ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసేవిధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని విశ్లేషకులు అంటున్నారు...

# ఉభయ సభలను కుదిపేసిన అదానీ సంక్షోభం

**– జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్**



**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) :** బీఆర్ఎస్ ఎంపీల నిరంతర ఆందోళనతో గురువారం కూడా అదానీ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించాయి.లోక్ సభ ప్రారంభం కాగానే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అదానీ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాల్సిందేనని పట్టుపట్టి డిమాండ్ చేస్తూ ఎంపీలు చేసిన నినాదాలతో పార్లమెంట్ మార్మోగింది. దీంతో స్పీకర్ ఉభయ సభలను వాయిదా వేయగానే , ఎంపీలంతా నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంటు ఒకటో నెంబర్ గేట్ వద్దకు చేరుకుని విపక్షాలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, ఆందోళన కొనసాగించారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ సంక్షోభం ఉభయ సభలనూ ఇన్ని రోజులుగా కుదిపేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అయినా సరే జెపిసి వేసేంతవరకు రెట్టింపు ఉత్సాహంతో ఆందోళన కొనసాగిస్తామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇప్పటికైనా మోదీ దిగొచ్చి అదానీ అంశంపై జేపీసీ వేసి, ఉభయ సభల్లో చర్చకు అనుమతించాలని నామ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు.దేశ ప్రజలకు కావాల్సింది సభలు వాయిదా కాదని , అదానీ అంశంపై జేపీసీ సభల్లో చర్చ అని నామ పేర్కొన్నారు.

# కొవ్వూరు రైల్వే లైన్ సంగతేమిటో తేల్చండి

**– కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏవి?**

**– కొత్తగా ఎన్ని రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేశారు?**

**– లోక్‌సభలో రైల్వే ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ లిఖితపూర్వక ప్రశ్న**

**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) :** దేశ వ్యాప్తంగా కొత్తగా ప్రతిపాదించిన, మంజూరు చేసిన కొత్త రైల్వే ప్రాజెక్టుల వివరాలను రాష్ట్రాల వారీగా తెలియజేయాలని లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా తెలంగాణలో భద్రాచలం రోడ్డు – సత్తుపల్లి రైల్వే మార్గానికి సంబంధించి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరించాలని కోరారు. ఈ రైలు మార్గానికి ఎన్ని నిధులు కేటాయించారో వెల్లడించాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలు, భద్రాచలం పుణ్యక్షేత్రం, అంతర్గత గిరిజన ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే ఈ రైలు మార్గాన్ని కొవ్వూరు వరకు పొడిగించే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. అయితే భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ కోసం తాను ఎన్నో ఏళ్లుగా నామ నాగేశ్వరరావు పోరాడుతున్న విషయం తెలిసిందే. ఈ రైల్వే లైన్ కోసం ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని,రైల్వే మంత్రిని కలసి, లేఖలు అందజేయడం జరిగింది. ఫలితంగా నత్తుపల్లి వరకు రైల్వే మార్గాన్ని పూర్తి చేసి, ప్రారంభించిన కేంద్రం కొవ్వూరు వరకు రైల్వే లైన్ ను పొడిగించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నామ పేర్కొన్నారు.ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రాల వారీగా కాకుండా జోన్ల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెబ్సైట్లో పొందుపర్చినట్లు చెప్పుకొచ్చారు. భద్రాచలం రోడ్ – సత్తుపల్లి రైల్లే లైన్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో కొంత పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, పెండింగ్ లో ఉందన్నారు. భూసేకరణ, అటవీ శాఖ క్లియరెన్స్, సహ భాగస్వామ్యం,అందుకు సంబంధించిన వాటా మొత్తాన్ని జమ చేయడం, చట్టబద్ధమైన అనుమతులు, భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలపై ఆధారపడి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కానీ మంత్రి సమాధానంలో కొత్త ప్రాజెక్టుల వివరాలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, నిధుల వివరాలు అడిగితే వెల్లడించలేదని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అంటే ముఖ్యమంత్రికి ఎందుకంత భయం

**– ముఖ్యమంత్రి వస్తే అరెస్ట్ చేస్తారా : ఆగ్రహం వ్యక్తం చేసిన ఎడవల్లి కృష్ణ**



**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లాలోని పంటలు నష్టపోయిన గ్రామాలను సందర్శించడానికి ఖమ్మం వస్తున్న సందర్భంగా టి పి సి సి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ను పాల్వంచ పట్టణ పోలీసులు తన నివాసం లొనే ఈ రోజు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేశారు.ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రజస్వామ్య దేశమా అప్రజస్వామ్య దేశమా అసలు అరెస్ట్ ఎందుకు చేయడం మీము ఏమైనా విధ్వంసాలకు పాల్పడుతున్నామా, ముఖ్యమంత్రి రాకను అడ్డుకుంటాం అని ఏమైనా పత్రిక ప్రకటన ఇచ్చామా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంటే కే.సి.అర్ కి ఎందుకు అంత భయం, ప్రజలకు మంచి చేసి ఉంటే ఇచ్చిన ప్రతి హామీ నిలపెట్టుకొని ఉంటే తెలంగాణ రాష్ట్ర అబివృద్ధికి పాటు పడి ఉంటే భయపడే వాడివి కాదు, అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.